

మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సోమయ్య, తదితరులు

జర్నలిస్టుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం

● రాష్ట్ర మంత్రి పొంగులేటి

రాంనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, దీర్ఘకాలంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు కోరారని, ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్యను గత ప్రభుత్వం పరిష్కరించకుండా పదేళ్లుగా జాప్యం చేసిందని తెలిపారన్నారు. శనివారం జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, తన్నీరు శ్రీనివాస్, కార్యదర్శి ఇ.చంద్రశేఖర్, నాయకులు కె.పాండురంగారావు, జె.ఉదయభాస్కర్‌రెడ్డి, యర్రమిల్లి రామారావు తదితరులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి సమర్పించారు. జర్నలిస్టులకు గతంలో మూడు సార్లు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తుందన్న నమ్మకం ఉందని వారు మంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో అనేక మంది జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల పెట్టారని, అలాంటి జరగకుండా నిరోధించాలని, రాష్ట్ర జిల్లా స్థాయి కమిటీలు వేయాలని కోరారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన విషయం వాస్తవమేనని, వారి సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

గొర్రెల పంపిణీ పథకంలో గోల్‌మాల్

- రైతులకు ఇవ్వాల్సిన రూ.2.10 కోట్లు బినామీ ఖాతాలకు మళ్లింపు
- మాజీ మంత్రి ఓఎస్డీ హస్తంపై అనుమానాలు
- గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

హైదరాబాద్/రాయదుర్గం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకంలో గోల్‌మాల్ చోటు చేసుకోగా గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన గొర్రెలకు సంబంధించిన డబ్బుల్ని వారి ఖాతాల్లో వేయకుండా బినామీ ఖాతాల్లో వేయడంతో రైతుల ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం రైతులకు గొర్రెలు పంపిణీ చేసేందుకు నిర్ణయించగా గత ఏడాది ఆగస్టులో కొండాపూర్‌కు చెందిన సయ్యద్ మొయిద్‌కు చెందిన లోలోనా ది లైవ్ కంపెనీకి కాంట్రాక్ట్ ఇచ్చారు. గొర్రెల కొనుగోలు కోసం మొయిద్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు రవికుమార్, కేశవసాయిలు పలు రాష్ట్రాల్లో పరిశీలించి చివరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో 18 మంది రైతుల నుంచి 133 యూనిట్లు గొర్రెలను కొనుగోలు చేశారు. ఆ రైతులకు చెల్లించాల్సిన డబ్బును వారి ఖాతాల్లో వేసే బాధ్యతను పశుసంవర్ధకశాఖ అధికారులు కాంట్రాక్టర్ మొయిద్‌కు అప్పగించారు. దీంతో అతడు పశుసంవర్ధక శాఖ అధికారులు కలిసి బినామీ అకౌంట్లు తయారుచేసి మొత్తం రూ.2.10 కోట్ల నగదు సొంత ఖాతాల్లో జమ చేసుకున్నారు. కాగా రైతులు డబ్బుల కోసం ప్రయత్నం చేసి చివరికి పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని సంప్రదించారు. అప్పటికే నగదు చెల్లింపులు పూర్తయినట్లు అక్కడ వారికి చెప్పారు. దీంతో తమకు చెల్లించాల్సిన డబ్బు బినామీ ఖాతాల్లోకి మళ్లించినట్లు గుర్తించి గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మొయిద్‌తో పాటు అసిస్టెంట్ డైరెక్టర్లు రవికుమార్, కేశవసాయి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా.. నగదు వేరే వారి ఖాతాల్లోకి బదిలీ అవ్వడం వెనుక గత ప్రభుత్వంలో పశుసంవర్ధక శాఖ మంత్రి వద్ద ఓఎస్డీగా పనిచేసిన అధికారి హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఇదంతా ఒక పక్కా ప్రణాళిక మేరకే జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రాజీవ్‌నగర్ పెన్షనర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శివకుమార్

ఎర్రగడ్డ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రాజీవ్‌నగర్ పెన్షనర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను పంజాగుట్ట సహాయ పెన్షన్ చెల్లింపు అధికారి శివకుమార్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు పీఎస్‌జీ కృష్ణశర్మ మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు భుజంగరావు, సత్యానందం, బద్రుద్దీన్ పాల్గొన్నారు.



కారుపై గిటార్ వాయిస్తూ నాట్యం చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

సిటీ టు హంపీ కార్ల ర్యాలీ

● రోటరీ ఆధ్వర్యంలో..

రాజేంద్రనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వర్ రావు(సీఆర్) ఫౌండేషన్‌లో డయగ్నోసిస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు నిధుల సేకరణ కోసం రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ ఆధ్వర్యంలో శనివారం కార్ ర్యాలీ నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్‌లోని ఉప్పర్‌పల్లి సోలిటర్ ఇంటర్నేషనల్ హైస్కూల్ నుంచి కర్ణాటకలోని హంపీ వరకు 364 కిలోమీటర్లు ఈ ర్యాలీ సాగనుంది. 20 కార్లలో వంద మంది సభ్యులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో కార్ల వేగం 45 కిలోమీటర్లు మించకుండా ఉంటుంది. కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, వాట్సాప్ చాటింగ్ చేస్తూ కార్లు నడపవద్దని, అతివేగం, మద్యం తాగి కార్లు నడపవద్దనే సందేశాలు ఇస్తూ ర్యాలీ సాగుతుందని రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ అధ్యక్షుడు అనిల్ రాంచందానీ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మీర్ ముర్తుజా అలీ, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా మజ్లిస్ మెగా జాబ్‌మేళా

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మజ్లిస్ ఆధ్వర్యంలో మల్లెపల్లి ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో శనివారం నిరుద్యోగ యువత కోసం ఏర్పాటుచేసిన మెగా జాబ్‌మేళా విజయవంతమైంది. గ్రేటర్ హైదరాబాద్ నుంచే కాకుండా పొరుగు జిల్లాలకు చెందిన సుమారు నాలుగువేలమందికి పైగా నిరుద్యోగ యువతీ-యువకులు ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థులకు ఆయా సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించి 150 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నట్టు ప్రకటించి, నియామక పత్రాలు అందించాయి. మరో 550 మంది అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించిన ఆయా సంస్థల ప్రతినిధులు వారం రోజుల్లో ఇంటర్వ్యూలకు రావాలని సూచించినట్టు మేళా నిర్వాహకులు తెలిపారు. నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ నేతృత్వంలో జరిగిన ఈ మేళాలో హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్‌పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్‌ఒవైసీ ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థులను అభినందించారు.

ఖైరతాబాద్‌లో పెరిగిన ఓటర్లు

● అభ్యంతరాలకు ఈ నెల 22 వరకు గడువు



ఖైరతాబాద్ నియోజకవర్గ ఓటర్ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల చేసిన డీసీ ప్రశాంతి, అధికారులు

ఖైరతాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటి వరకు ఖైరతాబాద్ నియోజకవర్గంలో 1,652 మంది ఓటర్లు పెరిగారు. కొత్తగా నమోదైన ఓటర్లను పరిగణలోకి తీసుకొని శనివారం నియోజకవర్గ ఈఆర్‌వో, సర్కిల్-18 ఉపకమిషనర్ ప్రశాంతి డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ 2,96,014 మంది ఓటర్లు ఉండగా, నెల రోజుల అనంతరం ఈ సంఖ్య 2,97,666కు చేరింది. ఈ డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై అభ్యంతరాలు, క్లెయిమ్‌లను జనవరి 22వ తేదీలోపు సమర్పించాలని ప్రశాంతి సూచించారు. పార్లమెంట్ ఎన్నికల జాబితాలో పేర్లు లేని వారు నమోదు చేసుకోవచ్చని, వాటన్నింటిని కలిపి తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని ఆమె తెలిపారు.

ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి 'ఏ'లో చేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీను ముదిరాజ్

పంజాగుట్ట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి 'ఏ'లోకి చేర్చే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని తెలంగాణ ముదిరాజ్ మహా వేదిక కన్వీనర్ డాక్టర్ జి.శ్రీను ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వేదిక కో-కన్వీనర్ అల్లుడు జగన్ ముదిరాజ్, సమన్వయకర్త బి.శ్రీనివాస్ ముదిరాజ్‌లతో కలిసి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల జనాభా ఉన్న తమ సామాజిక వర్గానికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని, కోకాపేటలో అసంపూర్తిగా ఉన్న ముదిరాజ్ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని, పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్, మెదక్, జహీరాబాద్,భువనగిరి నియోజకవర్గాల నుంచి పోటీచేసే అవకాశం, కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వాకిటి శ్రీహరిముదిరాజ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా తమ సామాజికవర్గం సర్వతోముఖాభివృద్ధికి త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో వేదిక నాయకులు రంజిత్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన వర్సిటీకీ వంద ఎకరాలు కేటాయించాలి

రాజేంద్రనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు నూతన భవన నిర్మాణం కోసం రాజేంద్రనగర్‌లో కేటాయించిన వంద ఎకరాల్లో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయానికి సంబంధించిన 57.5 ఎకరాల భూమి ఉందని, ఉద్యాన వర్సిటీకి కూడా వంద ఎకరాలను కేటాయించాలని వర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ చీనానాయక్ కోరారు. ఉద్యాన రైతుల మేలు కోసం 1982లో కూరగాయలు, సుగంధ ఔషధ మొక్కల పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మాగంటి

ఎర్రగడ్డ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు డి.సంజీవ, నాయకులు మహ్మద్ అజార్, జావెద్, ఘంటా మల్లేష్, మహ్మద్ అజీమ్, అఫ్సర్, మహ్మద్ సర్దార్, బాబుజానీ, హమ్మద్ ముజ్జు, ఇంతియాజ్ అలీ, యాదగిరి, శ్రీకాంత్‌గౌడ్, దాని శ్రీకాంత్, బాలకృష్ణ, శివ, రూపేష్, నరసింహ, బాలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అర్హులకు పథకాలు

● డాక్టర్ రవీందర్‌గౌడ్



ప్రజాపాలన దరఖాస్తులను అందజేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ రవీందర్‌గౌడ్

సనత్‌నగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ రవీందర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం సనత్‌నగర్ పరిధిలోని వెల్ఫేర్‌గ్రౌండ్, నెహ్రూపార్క్ తదితర ప్రాంతాల్లో ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలవుతాయని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ప్రతాప్, రామచందర్, మణిమాల తదితరులు పాల్గొన్నారు.

టెలివిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



నూతన సంవత్సర కానుకలను అందజేస్తున్న సురేష్ కుమార్

ఎర్రగడ్డ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): టెలివిజన్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలుగు టెలివిజన్ రైటర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగబాల సురేష్ కుమార్ తెలిపారు. శనివారం సంస్థ కార్యాలయంలో అక్షర పంచమి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సభ్యులకు నూతన సంవత్సర బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ తరఫున కార్మికులకు ఇళ్ల స్థలాల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సూర్యప్రకాశరావు, వీకే విజయ్ కుమార్, లక్ష్మి అక్కినేని, శశి బాలమ్మ, చెల్లె స్వప్న, శ్రీ పేరి, జ్యోతి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

చిత్తారమ్మదేవి జాతరకు ఏర్పాట్లు



షాపూర్‌నగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం చిత్తారమ్మదేవి జాతరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ నెల 19నుంచి వారం రోజుల పాటు జరగనున్న అమ్మవారి జాతరకు కమిటీ వారు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. కమిటీ అధ్యక్షుడు కూన అంతయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మాదిరిగానే జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. జాతరకు జంటనగరాల నుంచే కాక తెలంగాణ అన్ని జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు విచ్చేయనున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఎనిమిది రోజులపాటు జరగనున్న జాతరలో అమ్మవారికి ఒక్కో రోజు ఒక్కోలా పూజలు నిర్వహిస్తామన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జీడిమెట్ల పోలీసుల రక్షణలో గట్టి బందోబస్తు నిర్వహిస్తారని, అన్ని శాఖల అధికారులు జాతరలో పాలు పంచుకోనున్నారని తెలిపారు. జాతర ఈ నెల 19న శుక్రవారం ప్రారంభం అవుతుందని ప్రధాన జాతర ఈ నెల 21న ఆదివారం జరగనుందని పేర్కొన్నారు. ఆఖరు రోజున భక్తులు ఇచ్చే వడిబియ్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు ఆంధ్రజ్యోతి-ఏబీఎన్

ముత్యాల ముగ్గుల పోటీలు

● మహిళలందరికీ ఆహ్వానం

సనత్‌నగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రతి యేటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గులు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన' ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నేడు సనత్‌నగర్ జీహెచ్‌ఎంసీ వెల్ఫేర్ సెంటర్ గ్రౌండ్‌లో జరగనున్నాయి. ఆసక్తి గల మహిళలు ఈ పోటీలో పాల్గొనవచ్చు. చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి. ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలి. విజేతలకు ప్రథమ బహుమతి రూ.6 వేలు, ద్వితీయ బహుమతి రూ.4 వేలు, తృతీయ బహుమతికి రూ.3 వేలు ప్రదానం చేయనున్నారు. ఆసక్తి గల వారు 9848320091, 9866305718లో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలి.




శ్రీవారి సేవలో జస్టిస్ రాజేష్ బిందాల్, జస్టిస్ నగేష్, తదితరులు

శ్రీవారి సేవలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి

తిరుమల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేష్ బిందాల్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లిన ఆయన ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకుని తర్వాత గర్భాలయంలోని మూలమూర్తిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయక మండపానికి చేరుకోగా.. వేదపండితులు ఆశీర్వచనం చేశారు. తర్వాత అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు. అలాగే తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.

సైబరాబాద్‌లో బాధ్యత తీసుకున్న కొత్త డీసీపీలు

హైదరాబాద్ సిటీ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కొత్త డీసీపీలు బాధ్యతలు తీసుకున్నారు. సైబరాబాద్ క్రైం డీసీపీగా నరసింహారెడ్డి కొత్తపల్లి, రాజేంద్రనగర్ డీసీపీగా శ్రీనివాస్, సైబర్‌క్రైం డీసీపీగా శిల్పవల్లి, ఉమెన్ సేఫ్టీ డీసీపీగా సృజన కర్ణం, మేడ్చల్ డీసీపీగా శ్రీనివాస్ దన్నరపు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతిని మర్యాద పూర్వకంగా కలిశారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

● సైఫాబాద్ పీఎస్ పరిధిలో ఘటన



శ్రీరాముడు(ఫైల్)

ఖైరతాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ జాగీర్‌కు చెందిన అద్దెపల్లి శ్రీరాముడు(60) ప్రైవేట్ ఉద్యోగి. శనివారం ఉదయం లక్డీకాపూల్ మీదుగా తన స్కూటీపై ఉద్యోగానికి వెళ్తుండగా అదే మార్గంలో వస్తున్న ఆర్టీసీ బస్సు (ఏపీ 29 జడ్ 3485) పటాన్‌చెరు నుంచి సీబీఎస్ వైపునకు వెళ్తూ రవీంద్రభారతి సమీపంలో ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీరాముడు అక్కడికక్కడే మృతిచెందాడు. సైఫాబాద్ పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భార్య పుట్టింటికి వెళ్లిందని ఆత్మహత్యాయత్నం

● చికిత్స పొందుతూ మృతి

యూసుఫ్‌గూడ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్తాపానికి గురై యాసిడ్ తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రెహ్మత్‌నగర్‌లో నివాసం ఉండే సాగర తుకారం(45) ఆటో డ్రైవర్. 2009లో కర్ణాటకకు చెందిన సునీతతో వివాహమైంది. వీరికి పిల్లలు కలగలేదు. ఈ నేపథ్యంలో తుకారం మద్యానికి బానిస కావడంతో తరచూ ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 2న భార్యభర్తలు మధురానగర్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తమ మధ్య గొడవలు ఉన్నాయని, విడిపోతామని తెలిపారు. అనంతరం సునీత కర్ణాటకలోని పుట్టింటికి వెళ్లిపోయింది. మనస్తాపం చెందిన తుకారం ఈ నెల 4న యాసిడ్ తాగాడు. చుట్టుపక్కల వారు ఆస్పత్రికి తరలించి సునీతకు సమాచారం ఇచ్చారు. బావమరిది వచ్చి పరామర్శించాడు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన గంటలోనే మళ్లీ వాంతులయ్యాయి. దీంతో తుకారంను గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతిచెందాడు. తుకారం తల్లి కళావతి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బేగంపేట ఫ్లైఓవర్‌పై కారు బోల్తా..

● బెలూన్స్ తెరుచుకోవడంతో తప్పిన ప్రాణాపాయం



ప్రమాదం జరిగిన కారు

బేగంపేట, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): బేగంపేట ఫ్లైఓవర్‌పైకి శనివారం తెల్లవారుజామున అతి వేగంతో వచ్చిన కారు బోల్తా కొట్టింది. బెలూన్స్ ఓపెన్ కావడంతో కారులోని వారికి ప్రాణాపాయం తప్పింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుందన్‌బాగ్‌కు చెందిన శ్రీనివాస్ క్రెటా కారులో బేగంపేట నుంచి పంజాగుట్టకు అతి వేగంతో వెళ్తుండగా తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో బేగంపేట బ్రిడ్జిపై అదుపుతప్పి బోల్తా కొట్టింది. కారులో ఉన్న బెలూన్స్ తెరుచుకోవడంతో కారు నడుపుతున్న శ్రీనివాస్‌తోపాటు కారులో ఉన్న శివ, వంశీ ప్రాణాలతో బయటపడ్డారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చదువు, ధర్మంతోపాటు సాహసం నేర్పాలి!

ఇండియాలోనే కాదు.. ప్రపంచానికే రాముడు రాజు ● నాచారం డీపీఎస్‌లో ఘనంగా సీతారాముల కల్యాణం ● హాజరైన త్రిదండి చినజీయర్‌స్వామి



సీతారాముల కల్యాణంలో త్రిదండి చినజీయర్



సీతారాముల కల్యాణానికి హాజరైన భక్తులు

మల్లాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): నేటి సమాజానికి విద్య ధర్మం కాపాడుకునే సాహసం నేర్పించాలని త్రిదండి చినజీయర్‌స్వామి ఆకాంక్షించారు. నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో శనివారం చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. 500 ఏళ్ల తర్వాత రాముడు తిరిగి అయోధ్యకు వస్తుండడంతో ప్రజలు పండుగ చేసుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ నెల 20 నుంచి మార్చి 11 వరకు ముచ్చింతల సమతామూర్తి ద్వితీయ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలోనే 5 లక్షల సీతారాముల చిత్రపటాలను డీపీఎస్ చైర్మన్ కొమరయ్య పంపిణీ చేస్తారని తెలిపారు.

నేడు సీతాఫల్‌మండి బీదలబస్తీ ప్లేగ్రౌండ్‌లో .. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు



సికింద్రాబాద్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ప్రతి ఏడాది మాదిరిగా సంక్రాంతి పర్వదినం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గులు.. పవర్డ్ బై ఎయిమ్స్ విద్యా సంస్థలు, బెంగుళూరు, రియల్ పార్ట్‌నర్ స్వర్ణసీమ సుకేతన' వారి ముత్యాల ముగ్గుల పోటీలు ఈనెల 7వ తేదీ (ఆదివారం) సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలోని బీదల బస్తీ ప్లేగ్రౌండ్‌లో జరగనున్నాయి. సికింద్రాబాద్ జోన్ పరిధిలోని సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్‌లకు చెందిన మహిళలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.6వేలు, ద్వితీయ బహుమతి రూ.4వేలు, తృతీయ బహుమతి రూ.3వేలు ప్రదానం చేయనున్నారు. ఈ పోటీల్లో చుక్కల ముగ్గులు మాత్రమే వేయవలసి ఉంటుంది. ముగ్గుల రంగులు మహిళలు తమ వెంట తెచ్చుకోవాలి. పూర్తి వివరాలకు 99854 11024, 90000 44454 నెంబర్లకు ఫోన్ చేయవచ్చు



సీతారాముల కల్యాణంలో త్రిదండి చినజీయర్

చదువు ధర్మంతోపాటు సాహసం నేర్పాలి

- ఇండియాలోనే కాదు..ప్రపంచానికే రాముడు రాజు
- నాచారం డీపీఎస్‌లో ఘనంగా సీతారాముల కళ్యాణం
- హాజరైన త్రిదండి చినజీయర్ స్వామి

మల్లాపూర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): నేటి సమాజానికి విద్య ధర్మం కాపాడుకునే సాహసం నేర్పించాలని త్రిదండి చిన్నజీయర్ స్వామి ఆకాంక్షించారు. నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో శనివారం చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. 500 ఏళ్ల తర్వాత రాముడు తిరిగి అయోధ్యకు వస్తుండటంతో ప్రజలు పండుగ చేసుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. 20 నుంచి మార్చి 11 వరకు ముచ్చింతల సమతామూర్తి ద్వితీయ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలోనే 5 లక్షల సీతారాముల చిత్రపటాలను డీపీఎస్ చైర్మన్ కొమరయ్య పంపిణీ చేస్తారని తెలిపారు.



ప్రజాపాలన స్వీకరణ కేంద్రంలో ఎమ్మెల్యే లాస్యనందిత, బీఆర్ఎస్ నాయకులు

ప్రజా పాలన కేంద్రాలు సందర్శించిన ఎమ్మెల్యే

రెజిమెంటల్‌బజార్, జనవరి 6(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అందేలా చర్యలు తీసుకోవాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత అన్నారు. శనివారం మోండా డివిజన్ పరికిబస్తీ, డొక్కాలమ్మ టెంపుల్ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం మహాలక్ష్మి పథకంపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసి అర్హులైన మహిళలందరికీ న్యాయం చేయాలని అన్నారు. దరఖాస్తుదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, పార్టీ నాయకులు అజయ్, కర్ణకుమార్, సాయిప్రసాద్, గోపాల్, భవాని, అనిత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం



మలవైశాలి

బోయిన్‌పల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ బాలిక అదృశ్యమైన సంఘటన బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. బోయిన్‌పల్లిలోని కల్యాణి టాకీస్ వద్ద వసంత, హన్మంతులు రోజువారి కూలీపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఐశ్వర్య (16), మల వైశాలి (14)లు ఇద్దరు కుమార్తెలు. ఇద్దరూ చదువుమానేసి ఓ బ్యాంగిల్ స్టాల్‌లో పనిచేసుకుంటున్నారు. ఈ క్రమంలో చిన్న కూతురు మల వైశాలి ఈనెల మంగళవారం ఉదయం తాను పనికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్ళింది. రాత్రి వరకు తిరిగిరాలేదు. తెలిసిన వారి ఇంటికి వెళ్ళి ఉంటుందని అనుకున్న కుటుంబ సభ్యులు పట్టించుకోలేదు. కానీ శనివారం వరకు ఇంటికి తిరిగి రాలేదు. ఫోన్ చేయలేదు. దీంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తెలిసిన వారిని, బంధువులను ఆరాతీసినా ఫలితం లేకుండాపోయింది. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు శనివారం బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మైనర్ బాలిక మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా బోయిన్‌పల్లిలోని ఓ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న సింధు అనే యువకుడిపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో కుటుంబ సభ్యులు పేర్కొనడం గమనార్హం. కాగా కొన్ని రోజుల క్రితం పెద్ద కూతురు ఐశ్వర్య కూడా ఇంటి నుంచి వెళ్ళిపోయి అదృశ్యమైనట్లు పోలీసులు వెల్లడించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

- సైఫాబాద్ పీఎస్ పరిధిలో ఘటన



శ్రీరాముడు (ఫైల్)

ఖైరతాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ జాగీర్‌కు చెందిన అద్దెపల్లి శ్రీరాముడు(60) ప్రైవేట్ ఉద్యోగి. శనివారం ఉదయం లక్డీకాపూల్ మీదుగా తన స్కూటీపై ఉద్యోగానికి వెళ్తుండగా అదే మార్గంలో వస్తున్న ఆర్టీసీ బస్సు(ఏపీ 29 జడ్ 3485) పటాన్‌చెరు నుంచి సీబీఎస్ వైపునకు వెళ్తూ రవీంద్రభారతి సమీపంలో ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీరాముడు అక్కడికక్కడే మృతిచెందాడు. సైఫాబాద్ పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీవారి సేవలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి

తిరుమల, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేష్ బిందాల్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లిన ఆయన ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకుని తర్వాత గర్భాలయంలోని మూలమూర్తిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయక మండపానికి చేరుకోగా.. వేదపండితులు ఆశీర్వచనం చేశారు. తర్వాత అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు. అలాగే తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.



జస్టిస్ రాజేష్ బిందాల్

రోడ్లు తవ్వారు.. మరమ్మతులు మరిచారు



శ్రీనివాస్ గార్డెన్‌లో తవ్వి వదిలేసిన రోడ్డు

మారేడ్‌పల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలకు ముందు కంటోన్మెంట్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రజాప్రతినిధులు వాటిని అలాగే వదిలేశారు. వర్క్ ఆర్డర్ దక్కించుకున్న కాంట్రాక్టర్లు మంచి నీటి పైపులైన్ల కోసం, డ్రైనేజీ పైపులైన్‌ల కోసం తవ్వకాలు జరిపి పనులను చేపట్టారు. పనులు పూర్తయిన వెంటనే తవ్వకాలు జరిపిన చోట గుంతలు పూడ్చడంలో, మరమ్మతులు చేపట్టడంలో అధికారులు కాంట్రాక్టర్లకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోవడంతో వాటిని అలానే వదిలేశారు. దీంతో కంటోన్మెంట్ బోర్డు నాలుగో వార్డు పరిధిలోని శ్రీనివాస గార్డెన్, సీతాపతి కాలనీ, యాదవ బస్తీ, పికెట్, ఎరుకల బస్తీ పలు ప్రాంతాలలో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. దీంతో ఈ ప్రాంతాల మీదుగా రాకపోకలు సాగించే ప్రయాణికులు పాదచారులు, విద్యార్థులు, ఇబ్బందులు పడుతున్నారు. అయితే వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో బోర్డు అధికారుల పర్యవేక్షణ లేకపోడంతో సదరు కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా చేస్తున్నారని, దీంతో కొద్దిరోజులకే సమస్య పునరావృతమవుతుందని ప్రజలు వాపోతున్నారు.

కంటోన్మెంట్ సీఈఓ అభివృద్ధి పనులు కొనసాగుతున్న ప్రాంతాలను పర్యటించి ఎప్పటికప్పుడు ఇంజనీరింగ్ అధికారుల నుంచి పనుల తీరుతెన్నులను తెలుసుకుంటే బాగుంటుందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. గుంతలమయంగా, అధ్వానంగా మారిన రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.



సీతాపతి కాలనీ ప్రాంతాలలో తవ్వినరోడ్డు

ఘనంగా ఆంజనేయస్వామి ఆలయం వార్షికోత్సవాలు

బోయిన్‌పల్లి, జనవరి 6(ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని కంటోన్మెంట్ బోర్డు 1వ వార్డు పరిధిలోని బోయిన్‌పల్లి పుల్లారెడ్డి బంగ్లా వద్ద గల బాల హనుమాన్ ఆంజనేయస్వామి భక్తులు కోరుకున్న కోర్కెలు నెరవేరుస్తూ భక్తుల కొంగుబంగారమై విరాజిల్లుతూ అభయం ఇస్తున్నారు. దాతలు, భక్తులు, పురప్రముఖుల సహకారంతో ఈ ఆలయం పునర్నిర్మితమై అందరి సంకల్పంతో ఆంజనేయస్వామి నిత్యపూజలు అందుకుంటున్నారు.

ఈ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం పూర్తయి రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా రెండవ వార్షికోత్సవాన్ని దాతలు, భక్తులందరి సహకారంతో అత్యంత వైభవంగా వేడుకలను ఆలయ అర్చకులు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం 6 గంటలకు ఆంజనేయస్వామికి పాలాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు హోమాలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం కనులపండువగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, ప్రముఖ పారిశ్రామికవేత్త రాఘవరెడ్డి, వి.ఆర్ ఆస్పత్రి ఎండి నందకిషోర్, జేఎస్ఆర్ విద్యాలయాల డైరెక్టర్ త్రిశూల్ రెడ్డి, సెయింట్ మార్టిన్స్ విద్యాలయాల డైరెక్టర్ శ్రీకిషన్ యాదవ్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా అర్చకులు వీరిని ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. స్థానికులు, భక్తులందరూ కుటుంబ సమేతంగా పెద్దఎత్తున కార్యక్రమంలో రాముగౌడ్, ఆలయ అర్చకులు కరుణాకర్ స్వామి, సాయి స్వామి పాల్గొన్నారు.



బోయిన్‌పల్లి పుల్లారెడ్డి బంగ్లా వద్ద ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న జంపన్న ప్రతాప్, రాఘవరెడ్డి, నందకిషోర్, త్రిశూల్ రెడ్డి, శ్రీకిషన్ యాదవ్

వైభవంగా ధనుర్మాస పూజలు



ప్రత్యేక అలంకరణలో వెంకటేశ్వరస్వామి

బోయిన్‌పల్లి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లి న్యూసిటీ కాలనీలో గల వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం 31వ రోజున స్వామివారికి ఆలయ ప్రధాన పూజారి పవన్‌స్వామి భక్తులు అందజేసిన వివిధ రకాల పూలు పండ్లతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ నేపథ్యంలో తెల్లవారుజామున 4 గంటల నుంచి ధనుర్మాస ప్రవచనాలు తిరుప్పావై గీతాలు, అనంతరం వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు డాక్టర్ కీలంబి రామకృష్ణ భక్తులకు స్వామివారి ప్రవచనాలు వినిపించారు. ధనుర్మాసంను పురస్కరించుకుని ప్రతి నిత్యం భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ధనుర్మాసం వేడుకలు నిత్యం వస్తున్న భక్తులకు ప్రత్యేక అర్చనలు ఆలయ అర్చకులు దీపక్‌స్వామి, శ్రీధర్ స్వామిలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ అన్నిఏర్పాట్లు చేశారు. ఉత్సవాలలో భాగంగా ఈనెల 11న కుడారై, క్షీరన్నప్రసాద ఉత్సవంతోపాటు 14న గోదా రంగనాయకులు కల్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

అయోధ్య అక్షింతలు అందజేత

బౌద్ధనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రామమందిరం నుంచి ప్రత్యేక పూజలు అనంతరం వచ్చిన ప్రాణప్రతిష్ఠ పూజిత అక్షింతలను శనివారం సీతాఫల్‌మండిలోని పలు ప్రాంతాల్లో ఊరేగించారు. అనంతరం పలువురికి అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి, కనకట్ల హరి, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అయోధ్య అక్షింతలను అందజేస్తున్న బీజేపీ నాయకులు



ఈస్ట్‌జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన బి.సాయిశ్రీని సత్కరిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ తదితరులు

డీసీపీ సాయిశ్రీకి సత్కారం

బౌద్ధనగర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): ఈస్ట్‌జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన బి.సాయిశ్రీని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పోచయ్యయాదవ్, నగరపు శ్యామ్ తదితరులు ఉన్నారు.



రిసాలబజార్‌లో ఉచిత వైద్యసేవలు అందిస్తున్న వైద్య బృందం

బొల్లారంలో ఉచిత వైద్య శిబిరం

తిరుమలగిరి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): బీజేవైఎం జాతీయ కోశాధికారి పీఎం.సాయిప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం బొల్లారం రిసాలబజార్‌లోని యాదవ సంఘంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్‌తోపాటు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వార్డ్-8 బీజేపీ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ ముదిరాజ్, శ్రీకాంత్, పర్మేష్ యాదవ్, కిట్టు పింజర, బీ.శ్రీనివాస్ యాదవ్, వినోద్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న తీగుళ్ల పద్మారావుగౌడ్, కార్పొరేటర్లు

పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి

ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

బౌద్ధనగర్, జనవరి 6(ఆంధ్రజ్యోతి): పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఐదు డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు శనివారం సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, ప్రసన్నలక్ష్మి కలిసి ఆయన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అందించగలిగామని, అన్నివర్గాలకు చెందిన వారికి ప్రయోజనం చూకూర్చామన్నారు. భవిష్యత్‌లో కూడా అదేపద్ధతి కొనసాగిస్తామన్నారు. సీతాఫల్‌మండిలోని తమ కార్యాలయం పేదల సమస్యల పరిష్కార కేంద్రంగా కొనసాగుతుందని తెలిపారు. 27మంది లబ్ధిదారులు సుమారు 27లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్‌గౌడ్, మల్లారి అనిల్, శ్రీనివాస్, సునిల్, బెజ్జంకి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన వర్సిటీకి 100 ఎకరాలు కేటాయించాలి



డాక్టర్ చీనా నాయక్

రాజేంద్రనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు నూతన భవన నిర్మాణం కోసం రాజేంద్రనగర్‌లో కేటాయించిన 100 ఎకరాలలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయానికి సంబంధించిన 57.5 ఎకరాల భూమి ఉందని, ఉద్యాన వర్సిటీకి కూడా 100 ఎకరాలను కేటాయించాలని వర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ చీనానాయక్ కోరారు. ఉద్యాన రైతుల మేలు కోసం 1982లో స్థాపించిన కూరగాయలు, సుగంధ ఔషధ మొక్కల పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఈ పరిశోధనా కేంద్రంలో విభిన్న రకాలైన మొక్కల బీజ ద్రవ్యం (జర్మ ప్లాజం) ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఉద్యాన విద్యార్థులకు బోధనకు అవసరమైన జ్ఞానాన్ని పరిశోధన కేంద్రం అందిస్తోందన్నారు. రాష్ట్ర నలుమూలల ఉన్న ఉద్యాన రైతుల కోసం ఉద్యాన యూనివర్సిటీ ఉద్యాన పంటలపై నిర్వహించే అవగాహన సదస్సులకు ఈ పరిశోధనా కేంద్రం ముఖ్య భూమిక వహిస్తోందన్నారు. అలాంటి ఉపయోగకరమైన ఉద్యాన విశ్వవిద్యాలయం భూములు హైకోర్టుకు ఇస్తున్న ప్రభుత్వం, ఉద్యాన విశ్వవిద్యాలయానికి కూడా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోనైనా లేదా రంగారెడ్డి జిల్లాలో నగరానికి దగ్గరగా 100 ఎకరాలను కేటాయించి, పరిశోధనా కేంద్రం నిర్మించడానికి నిధులు కేటాయించాలన్నారు. త్వరలో తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (తుటా) ప్రతినిధుల బృందం సీఎం ఎ.రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలసి వినతిపత్రం అందజేస్తామని తుటా కన్వీనర్ డాక్టర్ సురేశ్ కుమార్‌తో కలసి డాక్టర్ చీనా నాయక్ వెల్లడించారు.

సిటీ టు హంపీ కార్ల ర్యాలీ

'రోటరీ' ఆధ్వర్యంలో



కారుపై గిటార్ వాయిస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

రాజేంద్రనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వర్‌రావు (సీఆర్) ఫౌండేషన్‌లో డయగ్నోసిస్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు నిధుల సేకరణ కోసం రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ ఆధ్వర్యంలో శనివారం కార్ ర్యాలీ నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్‌లోని ఉప్పర్‌పల్లి సోలిటర్ ఇంటర్నేషనల్ హైస్కూల్ నుంచి కర్ణాటకలోని హంపీ వరకు 364 కిలోమీటర్లు ఈ ర్యాలీ సాగనుంది. 20 కార్లలో వంద మంది సభ్యులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో కార్ల వేగం 45 కిలోమీటర్లు మించకుండా ఉంటుంది. కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, వాట్సాప్ చాటింగ్ చేస్తు కార్లు నడపవద్దని, అతివేగంతో కార్లు నడపవద్దని, మద్యం సేవించి కార్లు నడపవద్దనే సందేశాలు ఇస్తూ ర్యాలీ సాగుతుందని రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ దక్కన్ అధ్యక్షుడు అనిల్ రాంచందానీ తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మీర్ ముర్తుజా అలీ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మామిడి సోమయ్య తదితరులు

రాంనగర్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, దీర్ఘకాలంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు కోరారని, ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్యను గత ప్రభుత్వం పరిష్కరించకుండా పదేళ్లుగా జాప్యం చేసిందని తెలిపారన్నారు. శనివారం జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, తన్నీరు శ్రీనివాస్, కార్యదర్శి ఇ.చంద్రశేఖర్, నాయకులు కె.పాండురంగారావు, జె.ఉదయభాస్కర్‌రెడ్డి, యర్రమిల్లి రామారావు తదితరులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి సమర్పించారు. జర్నలిస్టులకు గతంలో మూడుసార్లు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తుందన్న నమ్మకం ఉందని వారు మంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో అనేక మంది జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల పెట్టారని, అలాంటి జరగకుండా నిరోధించాలని, రాష్ట్ర జిల్లా స్థాయి కమిటీలు వేయాలని కోరారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన విషయం వాస్తవమేనని, వారి సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



మల్లేపల్లి ఐటీఐలో శనివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో మజ్లిస్ అధ్యక్షుడు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్

విజయవంతంగా మజ్లిస్ మెగా జాబ్‌మేళా

- అభ్యర్థులను అభినందించిన ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): మజ్లిస్ ఆధ్వర్యంలో మల్లెపల్లి ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలో శనివారం నిరుద్యోగ యువత కోసం ఏర్పాటుచేసిన మెగా జాబ్‌మేళా విజయవంతమైంది. గ్రేటర్ హైదరాబాద్ నుంచే కాకుండా పొరుగు జిల్లాలకు చెందిన సుమారు నాలుగు వేలమందికి పైగా నిరుద్యోగ యువతీ-యువకులు ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థులకు ఆయా సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించి 150 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు ప్రకటించి, నియామక పత్రాలు అందించాయి.

మరో 550 మంది అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించిన ఆయా సంస్థల ప్రతినిధులు వారం రోజుల్లో ఇంటర్వ్యూలకు రావాలని సూచించినట్లు మేళా నిర్వాహకులు తెలిపారు. నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ నేతృత్వంలో జరిగిన ఈ మేళాలో హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్‌పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్‌ఒవైసీ ముఖ్య అతిథిగా హాజరై అభ్యర్థులను అభినందించారు.

గొర్రెల పంపిణీ పథకంలో గోల్‌మాల్

రైతులకు ఇవ్వాల్సిన రూ.2.10 కోట్లు బినామీ ఖాతాలకు మళ్లింపు

మాజీమంత్రి ఓఎస్డీ హస్తంపై అనుమానాలు

గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

హైదరాబాద్, రాయదుర్గం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకంలో గోల్‌మాల్ చోటు చేసుకోగా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన గొర్రెలకు సంబంధించిన డబ్బుల్ని వారి ఖాతాల్లో వేయకుండా బినామీ ఖాతాల్లో వేయడంతో రైతుల ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం రైతులకు గొర్రెలు పంపిణీ చేసేందుకు నిర్ణయించగా గత ఏడాది ఆగస్టులో కొండాపూర్‌కు చెందిన సయ్యద్ మొయిద్‌కు చెందిన లోలోనా ది లైవ్ కంపెనీకి కాంట్రాక్ట్ ఇచ్చారు. గొర్రెల కొనుగోలు కోసం మొయిద్ పశుసంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు రవికుమార్, కేశవ సాయిలు పలు రాష్ట్రాల్లో పరిశీలించి చివరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో 18 మంది రైతుల నుంచి 133 యూనిట్ల గొర్రెలను కొనుగోలు చేశారు. ఆ రైతులకు చెల్లించాల్సిన డబ్బును వారి ఖాతాల్లో వేసే బాధ్యతను పశుసంవర్థకశాఖ అధికారులు కాంట్రాక్టర్ మొయిద్‌కు అప్పగించారు. దీంతో అతడు పశుసంవర్థక శాఖ అధికారులు కలిసి బినామీ అకౌంట్లు తయారు చేసి మొత్తం రూ.2.10 కోట్ల నగదు సొంత ఖాతాల్లో జమ చేసుకున్నారు. కాగా రైతులు డబ్బుల కోసం ప్రయత్నం చేసి చివరికి పశుసంవర్థక శాఖ కార్యాలయాన్ని సంప్రదించారు. అప్పటికే నగదు చెల్లింపులు పూర్తయినట్లు అక్కడ వారికి చెప్పారు. దీంతో తమకు చెల్లించాల్సిన డబ్బు బినామీ ఖాతాల్లోకి మళ్లించినట్లు గుర్తించి గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మొయిద్‌తోపాటు అసిస్టెంట్ డైరెక్టర్లు రవికుమార్, కేశవ సాయి మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా.. నగదు వేరే వారి ఖాతాల్లోకి బదిలీ అవ్వడం వెనుక గత ప్రభుత్వంలో పశుసంవర్థక శాఖ మంత్రి వద్ద ఓఎస్డీగా పనిచేసిన అధికారి హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా ఇదంతా ఒక పక్కా ప్రణాళిక మేరకే జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.